**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13-03-2018.**

# చనిపోయిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు. దీని వలన మరణించిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఆ చనిపోయిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోసియేషన్ ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగా తమ విన్నపములను పై అధికారులకు విన్నవించగా వెంటనే నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారు సహృదయంతో అంగీకరించి, అనుమతి ఇవ్వడం జరిగింది.

ఈ నేపథ్యంలో విజయవాడ వివిద పోలీస్‌స్టేషన్‌లలో విధులు నిహించినాడు, చివరిగా సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌లో విదులు నిర్వహిస్తూ అనారాగ్యం కారణంగా ది.26.12.2017వ తేది మృతి చెందిన శ్రీ జి.వి.నాగేశ్వరరావు (హెచ్.జి. 540) సతీమణి శ్రీమతి జి.రమాదేవిగారికి రూ.3,95,600/- నగదు కలిగిన చెక్కును పోలీస్ కమీషనర్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతీ రాణా టాటా ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా అండ్ ఆర్డర్-1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, హోంగార్డు కమాండెంట్ శ్రీ పి.ప్రకాశరావు, హోంగార్డు ఏసిపి శ్రీ రామకృష్ణ, హోంగార్డు ఆర్.ఐ శ్రీమతి ఆర్.సిరీషా తదితరులు పాల్గొన్నారు.

-- xx --